క్లుప్తంగా

సామాజిక సేవలో ముందుండాలి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ

మాడుగులపల్లి : సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలని ఎస్‌ఐ కైగూరి నరేష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో అమ్మానాన్న స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జెడ్పీటీసీ పుల్లెంల సైదులుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో శ్రీశైలం పేరం వెంకటయ్య, కోటిరెడ్డి, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



కుక్కడంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్

మాడుగులపల్లి : రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్ అన్నారు. మండలంలోని కుక్కడం, గండ్రవానిగూడెం గ్రామాల్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఇబ్బంది లేకుండా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ రవీందర్ రావు, వైస్ చైర్మన్ వల్లపుదాసు పద్మవెంకటయ్య, డైరెక్టర్లు మాధవరెడ్డి, మల్లికంటి పాపయ్య, సిబ్బంది యాదగిరి, శేఖర్, నాగరాజు, గిరి, విహాన్ పాల్గొన్నారు.

మద్దతు ధర పొందాలి



వేములపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ పుట్టల సునీత

వేములపల్లి : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర రూ.2060 పొందాలని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ వెంట పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంక్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లను తీసుకొచ్చినట్లయితే నేరుగా వారి ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, ఎంపీటీసీ చల్లబొట్ల చైతన్య, వల్లపుదాసు పద్మ, సీఈఓ రవీందర్, ఏఓ రుషేంద్రమణి, జడ రాములు, కృపయ్య, యాదగిరి, శేఖర్, నాగరాజు, గిరి, రైతులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

హాలియా : అయ్యప్పస్వామి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా స్థానిక ఆంజేయ స్వామి ఆలయంలో ఉన్న అయ్యప్పస్వామికి శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు రమణ శాస్త్రీ ఆధ్వర్యంలో ఆలయంలో అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో అయ్యప్ప నామస్మరణ చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పానుగంటి మల్లయ్య, శంకరాచార్యులు, బాలకృష్ణ, ఆచారి, శివప్రసాద్, శ్రీను, వెంకన్న, బీష్మాచారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయిస్తాం



పనులను పరిశీలిస్తున్న కమిషనర్

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీటీఎస్‌లో వేస్తున్న ప్రధాన రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ, డ్రెయినేజీ పనులు ఏకకాలంలో చేపట్టి పూర్తి చేస్తున్నామని తెలిపారు. పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు నరసింహారెడ్డి, వెంకన్న, అశోక్‌కుమార్ ఉన్నారు.

స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్‌కు నివాళి

స్ఫూర్తి ప్రదాత, భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బహుజన అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు డాక్టర్ భీమ్ రావు అంబేడ్కర్ 132వ జయంతిని మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల, సంఘాల నాయకులు, అధికారులు అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



మిర్యాలగూడ : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ భార్గవ్, తదితరులు



చింతపల్లి : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, తదితరులు



దామరచర్లలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ కృష్ణమూర్తి, సిబ్బంది



మిర్యాలగూడ టౌన్ : అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ అర్బన్ : సీపీఐ కార్యాలయంలో..



అడవిదేవులపల్లి : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ



మాడుగులపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..



వేములపల్లిలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధి హామీ కూలీలు, సిబ్బంది



తిరుమలగిరిలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, సిబ్బంది, తదితరులు



పెద్దవూరలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



గుర్రంపోడు : కొప్పోలులో..



నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో..



త్రిపురారంలో..



దేవరకొండ : స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



కొండల్లేపల్లి : కొల్‌ముంతలపహాడ్‌లో..



డిండి : ఎంపీడీఓ కార్యాలయంలో..



పెద్దఅడిశర్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో..



మిర్యాలగూడ టౌన్ : నివాళులర్పిస్తున్న గాంధీనగర్‌వాసులు



మిర్యాలగూడ అర్బన్ : తడకమళ్లలో..



మాడుగులపల్లి : కల్వలపాలెంలో..



పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లిలో..



దేవరకొండ : సీపీఐ కార్యాలయంలో..



డిండి : అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



నాగార్జున సాగర్ : అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెన్‌కో అధికారులు, సిబ్బంది



మిర్యాలగూడ ప్రెస్‌క్లబ్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ సబ్‌స్టేషన్‌లో 220 కేవీ ఈహెచ్‌టీ 33కేవీ బస్ బార్ రిపేర్ కారణంగా నేడు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు శుక్రవారం తెలిపారు. దీనిలో భాగంగా పట్టణంతో పాటు ఈదులగూడ, ఎఫ్‌సీఐ, ఇందిరమ్మకాలనీ, వెంకటాద్రిపాలెం, కొత్తగూడెం, ఊట్లపల్లి, రామచంద్రగూడం, అంవతీపురం, నూనవత్‌తండా, నందిపాడు సబ్‌స్టేషన్‌లకు సంబంధించిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ఉదయం 8గంట నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారులు సహకరించాలని కోరారు.

రేపు మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

నిడమనూరు : స్థానిక మోడల్ స్కూల్‌లో 2023–24 విద్యాసంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న వారికి ప్రవేశ పరీక్ష ఈనెల 16న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రంజిత శుక్రవారం తెలిపారు. ఆరో తరగతిలో వంద సీట్లకు ఆదివారం ఉదయం 10–12 గంటల మధ్య, 7వ తరగతి నుంచి 10వ తరగతి వారికి అదే రోజు మధ్యాహ్నం 2–4 గంటల మధ్య పరీక్ష నిర్వహించున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో హాల్ టిక్కెట్‌లు పొందవచ్చని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, శానిటైజర్ వెంట తీసుకురావాలని సూచించారు.

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

డిండి : దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతావత్ భీల్యానాయక్, నేనావత్ కిషన్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దతండాల్లో నూతనంగా నిర్మించే కనకదుర్గమ్మ ఆలయానికి వారు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వారి వెంట లాలూనాయక్, లోక్యానాయక్, దశరథం, ఆలీ, పేట కొండల్, గోపాల్, హరినాయక్, నాగరాజు, మోతీలాల్, జైపాల్ నాయక్ ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

కొండమల్లేపల్లి : నాంపల్లి మండలం దేవత్‌పల్లి చెరువు నుంచి ట్రాక్టర్లలో ఇసుకను కొండమల్లేపల్లి మండలం దంజీలాల్‌తండా గ్రామపంచాయతీలో ఇంటి నిర్మాణానికి అక్రమంగా తరలిస్తుండగా దేవత్‌పల్లి గేటు సమీపంలో రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్‌ఐ వీరబాబు తెలిపారు.

సాగర్‌లో 'జబర్దస్త్' బృందం



శివారెడ్డిని సన్మానిస్తున్న విజయవిహార్ హోటల్ యాజమాన్యం

నాగార్జునసాగర్ : హైదరాబాద్ నుంచి మాచర్లకు వెళ్తూ జబర్దాస్త్ ఆర్టిస్టుల బృందం నాగార్జునసాగర్ విజయవిహార్‌లో శుక్రవారం కాసేపు ఆగారు. టీఎస్ టూరిజం హోటల్ యాజమాన్యం వారికి స్వాగతం పలికి మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డికి జ్ఞాపిక అందజేశారు. ఆగినవారిలో ఆటో రాంప్రసాద్, బుల్లెట్ భాస్కర్, నరేష్, యాంకర్ వర్ష, శాంతిస్వరూప్ తదితరులున్నారు.

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నియోజకవర్గ పాలక్ కవిత

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణాలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ పాలక్, ప్రముఖ నటి కవిత, రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌కు చెందిన 50మంది యువకులు ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి నియోజకవర్గ పాలక్ కవిత కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో అత్యున్నత స్థానాలకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలకు కల్పించిన ఘనత బీజేపీదేనన్నారు. తెలంగాణాలో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రత్యామ్నయం బీజేపీ మాత్రమేనన్నారు. తెలంగాణాలో కేసీఆర్ మాయ మాటలను నమ్మే పరిస్థితి లేదన్నారు. పార్టీ కార్యకర్తలు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు పార్టీ పటిష్టతపై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. ప్రతి పార్టీ కార్యకర్త వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచి సైనిడికుడిలాగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు దొండపాటి వెంకట్‌రెడ్డి, సీనియర్ నేత బంటు సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, చలమల సీతారాంరెడ్డి, కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, శ్యాం, శేఖర్, లక్ష్మణ్‌సింగ్, అంతయ్య, నరేష్‌నాయక్‌లు తదితరులు పాల్గొన్నారు.

కూలి డబ్బులు ఇప్పించాలని కార్యదర్శికి వినతి



వినతి పత్రం అందజేస్తున్న కూలీలు

హాలియా : నాయుడుపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో గతేడాది పని చేసిన ఉపాధి హామీ కూలీలకు డబ్బులు రాలేదని వెంటనే కూలీలకు కూలి డబ్బులు ఇప్పించాలని కోరుతూ గిరిజన ప్రజాసమాఖ్య జిల్లా అధ్యక్షుడు సర్దార్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయుడుపాలెం గ్రామ పంచాయతీలో గతేడాది తొమ్మిది వారాల పాటు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలకు నేటి వరకు డబ్బులు చెల్లించలేదని ఈ విషయంపై కూలీలు మండల ఎంపీడీఓకి విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆయన వాపోయారు. వెంటనే ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలని లేని పక్షంలో కూలీల తరుపున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేతావత్ కిరణ్‌నాయక్, సూరిబాబు, ఎఫ్ఏ రాముడు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ : అంబేడ్కర్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోరారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో రూ.1.60కోట్లతో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచన విధానాలు దేశానికి శ్రేయస్కరమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 125అడుగుల అతి పెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇందుకు గాను ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. అంతకు ముందు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, ఏఎస్‌డబ్ల్యూఓ వెంకటకృష్ణ, మున్సిపల్ చైర్మన్ నర్సింహా, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేశ్‌గౌడ్, మాధవరం సునీతాజనార్ధన్‌రావు, చింతపల్లి సుభాష్, రాహత్‌అలీ, దళిత సంఘాల నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు తదితరులున్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

చింతపల్లి : మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్‌లో శనివారం నిర్వహించనున్న బీఆర్‌ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్‌లో నిర్వహించే సభాస్థలాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ సమ్మేళనానికి విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గోరేటి వెంకన్న హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, నట్వ గిరిధర్, రాంబాబునాయక్, అంజిబాబు, నరేందర్‌రావు, శాంతయ్య, ఖాలెద్, ఆంజనేయులు తదిరులు పాల్గొన్నారు.

మనుషుల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ : మనుషుల మధ్య మతాల పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని చిన్న మసీదులో సీపీఎం, ఆవాజ్ కమిటీల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును కేంద్ర ప్రభుత్వం హరించివేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని అపహాస్యం పాలు చేస్తూ మనువాదాన్ని అమలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. లౌకిక ప్రజాస్వామ్య దేశంలో అన్ని మతాల ప్రజలకు జీవించే హక్కు ఉందని అలాంటి ప్రశాంత వాతావరణంలో మనుషుల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. నిరంతరం ముస్లింలకు అండగా ఉన్నానని, భవిష్యత్‌లో ముస్లింల సంక్షేమానికి తనవంతుగా సహకారాన్ని అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు బావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎండి.అంజాద్, అయూబ్, బాబునాయక్, హాఫస్‌అలీ, అంజాద్, కరీం, జహంగీర్, వదూద్, సమాద్, ఖాజా హమీదొద్దిన్, పాషా, మౌజాంఅలీ, రఫి, షకీల్, జాని, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘాల ర్యాలీకి ఎస్టీయూ మద్దతు

రామగిరి(నల్లగొండ) : సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 16న జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల నుంచి క్లాక్‌టవర్ సెంటర్ వరకు నిర్వహించే ర్యాలీకి స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని సంఘం జిల్లా అధ్యక్షుడు ఘనపురం భీమయ్య, ప్రధాన కార్యదర్శి కొనకంచి వీరరాఘవులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సమస్యలు పరిష్కారం



దొండవారిగూడెంలో జోడోయాత్ర చేస్తున్న మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్

మిర్యాలగూడ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఎల్ఆర్ చేపడుతున్న రెండో విడత 'హాథ్ సే హాథ్ జోడో' యాత్ర మండలంలోని దొండవారిగూడెంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు అందజేస్తామని, రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాదిల శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.